17వ

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా

కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,24 మార్చి 2024

1


# తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

## - అధికారులకు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో వేసవి దృష్ట్యా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రణాళిక ప్రకారం చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా అధికారులకు ఆదేశించారు. శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్ జవహార్ రెడ్డి విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ డా కృతికాశుక్లా కాకినాడ ఆమె క్యాంపు కార్యాలయం నుంచి హాజరయ్యారు. జాతీయ ఉపాధి హామీ పథకం పని దినాలు, కరువు మండలాలు వేసవిలో తాగునీటి అవసరాల సన్నద్ధత ఇతర ప్రాధాన్యత అంశాలపై సీఎస్ జవహార్ రెడ్డి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనుల లేబర్ కాంపోనెంట్ పెంపుతో పాటు, కూలీల కొరత లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యానికి కనుగుణంగా పనులలో పురోగతి కనబరచాలన్నారు. ప్రాముఖ్యంగా పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువ నమోదు అవుతున్న నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా చూడాలన్నారు. తాగునీరు కొరత అవసరాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి,ఆర్డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.శ్రీనివాసు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జవాబు దారీతనం పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ

## -ఉల్లంఘనల పై తనిఖీలు నిర్వహిస్తున్నాం , కేసులు నమోదు చేయడం జరుగుతోంది

## - జిల్లా ఎన్నికల అధికారి డా కె.మాధవీలత



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు 2024ను అత్యంత పారదర్శకంగా,జవాబుదారీ తనంతో కూడి నిర్వహించడానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరిగిందనీ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కే.మాధవీలత శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. రాజకీయ పార్టీల, అభ్యర్థుల అందచేసే అభ్యర్థన మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి వారీ కార్యాలయం , కలెక్టరేట్ నందు వివిధ విభాగాలను ఏర్పాటు చేసి ఆయా విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులని నియమించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి బృందం (ఎమ్‌సిసి),1950 కాల్ సెంటర్,సి-విజిల్, సువిధా, కంప్లైంట్ సెల్ , కమాండ్ కంట్రోల్ కేంద్రం , ఖర్చుల అంచనా బృందం, మీడియా ధృవీకరణ మరియు పర్యవేక్షణ కమిటీ (ఎంసి ఎంసి), తదితర విభాగాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 236 లైసెన్స్ ఆయుధాలు కోసం అవసరమైన అనుమతులను ఇవ్వటం జరిగింది. 177 మంది అప్పగించడం జరిగిందని, 58 ఆయుధాలు బ్యాంకులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి కి అనుసరించి జారీ చేసిన అనుమతులు , ఉల్లంఘన , తదితర అంశాలపై శనివారం వరకు జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం ద్వారా విడుదల చేసిన వాటి సమగ్ర సమాచారం అందచేస్తున్నట్లు తెలిపారు. అనుమతులు సువిధా ద్వారా, నేరుగా వొచ్చిన దరఖాస్తులు ఒకటీ పరిశీలనలో ఉంది. వచ్చిన విజ్ఞప్తులకు మార్గదర్శకాలకు అనుగుణంగా 48 గంటల్లో అనుమతి జారీ చేయడం జరుగుతుంది.ఎమ్‌సిసి అధ్వర్యంలో 21 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు,21 స్టాటిస్టికల్ సర్వైవల్ బృందాలు,21 వీడియో విజిలెన్స్ బృందాలు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

**శనివారం రోజు నాటికి నివేదిక :** ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద ఐపి 107సీ ఆర్పీ కింద 46 కేసులు, ఐపి 110సీ ఆర్పీ కింద50 కేసులు నమోదయ్యాయని తెలిపారు. పోస్టర్లు , వాల్ పెయింటింగ్ , తదితరాలు చెంది ప్రభుత్వ అధీనంలో ఉన్న ప్రాంతాల్లో 29,855చోట్ల,ప్రవేటుఅధీనంలో ఉన్నప్రాంతాల్లో8,074 చోట్ల, విగ్రహాలకు ముసుగులు చెంది 4,817 విగ్రహాలకు, సి విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులు-151(అందిన సమాచారం పై 100 నిమిషాల్లోగా స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది ) నియోజక వర్గాల వారీగా అనపర్తి 44 , గోపాలపురం 20 , కొవ్వూరు 10 , నిడదవోలు 12 , రాజమండ్రి అర్బన్ 30,రాజమండ్రీ రూరల్ 31,రాజానగరం4) ఎక్సైజ్ కి చెందిన 13 కేసులు నమోదు చేయడం జరిగింది.

# పోలింగ్ కేంద్రాల 142,155 విస్తృత తనిఖీలు



## -కమీషన్ మార్గదర్శకాల ప్రకారం వసతులు కల్పించాలి

## -రూరల్ ఆర్వో తేజ్ భరత్

**రాజమహేంద్రవరం రూరల్,మేజర్‌న్యూస్** :రాజమండ్రి అర్బన్ నందుఉన్న రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోకి పోలింగ్ స్టేషన్లను రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం, రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా జాయింట్ కలక్టరు ఏన్.తేజ్ భరత్ సందర్శించడం జరిగినది.శనివారం సాధారణ ఎన్నికలు-2024కి సంబంధించి రాజమండ్రి రూరల్‌కి చెందిన టి.నగర్, ఇన్నీస్ పేట, ఆల్కాట్స్ గార్డెన్ నందు పోలింగ్ స్టేషన్లను జాయింట్ కలెక్టర్ / రూరల్ ఆర్వో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమండ్రీ రూరల్ ఆర్వో, జేసి తేజ్ భరత్ పరిశీలిస్తూ , రానున్న సార్వత్రిక ఎన్నికలని సజావుగా నిర్వహించే క్రమంలో పోలింగ్ స్టేషన్‌లలో అన్ని ఏర్పాట్లను ముందస్తుగా సిద్ధం చేసుకొని, నివేదిక అందజే యాలని ఆదేశించా రు.తొలుత ఇన్నీస్ పేటలో ఉన్నటువంటి పోలింగ్ స్టేషన్-155ను సందర్శించారు. అనంతరం టి.నగర్‌లో ఉన్నటువంటి హిందూ సమాజ్ భవనంలోని పోలింగ్ స్టేషన్-142 ను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ తాలూకు బూత్ స్థాయి అధికారివివరాలు ప్రస్ఫుటంగా కల్పించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తప్పనిసరిగా లైటింగ్ ఏర్పాటు చెయ్యడం, త్రాగునీటి వ్యవస్థ, టాయిలెట్ సౌకర్యం ఓటర్లకు అందుబాటులో ఉంచాల్సి ఉంటుందనీ అన్నారు. ఆర్వో వెంట ప్లానింగ్ అధికారి కోటయ్య,142 పిఎస్‌బిఎల్‌వో-ఈ.సౌజన్య,155 బిఎల్‌వో- కె.రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు సిఐటియు ఘన నివాళులు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** సిఐటియు ఆధ్వర్యంలో విప్లవ వీరులైన భగత్ సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి నివాళులు కచేరిపేటనందుగల జిల్లాకార్యాలయంలోఅర్పించారు.ఈ సందర్భం గా సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, జిల్లా ఉపాధ్యక్షులు కే.సత్తిరాజు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించిమాట్లాడుతూస్వాతంత్ర పోరాటంతోఏమాత్రమూ సంబంధం లేనిశక్తులునేడుఅధికారంలోభారతదేశాన్ని పాలిస్తున్నాయని, ఎందరో త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్ర భారతాన్ని ఫాసిస్టు పాలన దిశగా బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం తీసుకువెళుతుందన్నారు. రాజ్యాంగాన్ని సైతం ధిక్కరిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని విమర్శించారు. ఎలక్ట్రోరల్ బాండ్ బీజేపీ మోడీ అతిపెద్ద అవినీతి ప్రజల్లో చర్చ జరగకుండా ప్రతిపక్ష నాయకులను తప్పుడు కేసులు బనాయించి జైళ్లకు పంపుతుందని,ఎన్నికల్లో ప్రచారం చేసుకునే ప్రాథమిక స్వేచ్ఛను ప్రతిపక్షాలకు లేకుండా చేసి మరలా అధికారం లో కొనసాగాలనే కుట్ర చేస్తుందని విమర్శించారు. కార్పొరేట్ మీడియా సైతం మోడీ ప్రభుత్వ అవినీతి విధానాలను బలపరుస్తూ దేశప్రజలకు నిజాలు తెలియకుండా ఏమారుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశ యువతరం ఆర్ఎస్ఎస్, బిజెపి శక్తులను ఓడించడం ద్వారా భగత్ సింగ్ ఆలోచనలను, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్, కోశాధికారి మలకా రమణ, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రమణమ్మ, నర్ల ఈశ్వరి, కామేశ్వరి నాగలక్ష్మి, వేణు, జ్యోతి, రత్న కుమారి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు అవగాహన సదస్సు



**అల్లవరం, మేజర్ న్యూస్ :** డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఙూ), రాజుజుణ డివిజన్, న్యూఢిల్లీ మరియూ బోనం వెంకటాచలమయ్య ఇంజనీరింగ్ కళాశాల-ఓడలరేవు ఆధ్వర్యంలో అరగట్లపాలెం గ్రామంలో మత్స్యకారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం బెండమూర్లంక శివారు గ్రామమైన అరగట్లపాలెంలో 86 మంది మత్స్యకారులకు కళాశాల శాస్త్రవేత్తలు తాము రూపొందించిన జలదీపం ప్రదర్శించారు. ఈ జలదీపం అతి తక్కువ ఖర్చుతో పొందవచ్చుననీ, ఉప్పు నీటితో పనిచేస్తుందనీ, సముద్ర యానంలో ఉన్న మత్స్యకారులకు రాత్రి సమయాల్లో దిక్సూచిగా ఉపయోగపడుతుందని, సెల్ఫోన్ ఛార్జింగ్ కు, ఇళ్ళలో కరెంటు లేనప్పుడు వాడు కోవచ్చుననీ తెలిపారు. ఈ జలదీపం రూపకల్పనలో ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ డా.వల్లురి ధనరాజ్, కో ప్రిన్స్‌పాల్ ఇన్వెస్టిగేటర్స్ డా. జి.జినా, డా. దేవ బాలన్, కో ఆర్డినేటర్ డా. జీ.నరసరాజు, ఫీల్డ్ అసోసియేట్ జీ.రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సీహెచ్.డీ.జె.రాజు కృషి చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి విఎస్ఏ, డీన్ డాక్టర్ టీవీ జనార్దన్‌రావు, ఎ.ఖీ:ూ వీ.ూ..నరసింహ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాము ఆఫీసర్ ఎస్.టి.నాయుడు, యుఎస్ఎ కోఆర్డినేటర్ జీ.లోవరాజు మరియు 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రచారాలకు అనుమతులు తప్పనిసరి..

## -వంగా గీత ఎన్నికల ప్రచారాన్ని ఆపిన ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు



**పిఠాపురం,మేజర్‌న్యూస్** :పిఠాపురం నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎవరైనా ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రచారాలకు కచ్చితంగా ఎన్నికల అధికారుల నుండి అనుమతులు పొంది ఉండాలని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఆర్ వి ప్రసాద్ పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిని కాకినాడ ఎంపి వంగా గీత విశ్వనాథ్ ఎన్నికల ప్రచారాన్ని వేగం పెంచారు. జనసేన తరుపున పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇక్కడ నుండే బరిలో ఉండటంతో ఆమె ముందుగానే ప్రచారం ప్రారంభించారు. దానిలో భాగంగా శనివారం మున్సిపల్‌వైస్ చైర్పర్సన్ కొత్తపల్లి పద్మ, వైఎస్ఆర్సిపి నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ (బుజ్జి) ఆధ్వర్యంలో స్థానిక మూడు, నాలుగు వార్డుల్లో ఆమె పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులతో కలిసి వైసిపి జెండాలతో ఇంటింటా ప్రచారం చేశారు. వార్డులలో గీత ప్రచారంకు ప్రజలు హారతులు ఇచ్చి బ్రహ్మరథం పట్టారు. ఇంటింటికి గీత అనుచరులతో ఎన్నికల చేస్తుండగా ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి ఆర్ వి ప్రసాద్ పోలీసు సిబ్బందితో వచ్చి ప్రచారాన్ని అపాలని, అనుమతులు లేకుండా ప్రచారం ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. అనుమతుల్లేకుండా ప్రచారాలు చేస్తే ఎన్నికల నియమావళి ఉల్లంఘన కింద వస్తుందన్నారు. అనుమతి పత్రాలు ఉంటే చూపించాలని లేకుండా ప్రచారం చేయొద్దని సూచించారు. దాంతో గీత అనుచరులతో ప్రచారాన్ని ఆపి వెనుదిరిగారు. ఎన్నికలలో ప్రచారానికి ఖచ్చితంగా అనుమతులు తీసుకోవాలని, ఆయా పార్టీల ప్రతినిధులు ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ నిబంధనలు పాటిస్తూ సహకరించాలని ఆర్‌వి ప్రసాద్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో గీత వెంట వైఎస్ఆర్సిపి నాయకులు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గండేపల్లి రామారావు (బాబి) కొప్పన శివనాథ్, బత్తుల సాయి, పట్టణ ఎస్సీ సెల్ విభాగ అధ్యక్షులు బత్తిన రాజశేఖర్, నాయకులు వజ్రపు వీరేశ్, పశ్చిమల్ల అప్పలరాజు, గ్రంధి వెంకట గణేష్, వార్డు కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పీడీఎస్‌యూ-పీవైఎల్ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో కాకినాడలో ఘనంగా కామ్రేడ్ భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలు జరిగాయి. భారత జాతీయోద్యమంలో మాతృ దేశ విముక్తి కోసం చిన్న వయస్సులోనే ప్రాణాలును అర్పించిన కామ్రేడ్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ 93వవర్ధంతిసభకు పీడీఎస్‌యూ నాయకులు బిసిద్దూ అధ్యక్షతవహించారు. ముందుగాకాకినాడ స్థానిక జగన్నాధపురం గుడిమెట్లవారి వీధిలో కామ్రేడ్ భగత్ సింగ్ విగ్రహానికి పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి వి.చిట్టిబాబు, పీడీఎస్‌యూ ఉమ్మడి తూర్పు గోదావరిజిల్లా అధ్యక్షురాలు వి.మయూరి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్శివి.బీమశంకర్,వార్డెన్ఉషారాణి,సత్య, పీడీఎస్‌యూ కాకినాడ డివిజన్ అధ్యక్షుడు ఎస్. ప్రేమ్ కుమార్, చింతా రాజా రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వి.చిట్టిబాబు, పీడీఎస్‌యూనాయకులు బి.సిద్దూ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్శి వి. బీమ శంకర్ మాట్లాడుతూ భగత్ సింగ్ 1907లో పంజాబ్‌లో లాయల్పూర్ జిల్లా బంగాలో దేశ భక్తుల కుటుంబంలో జన్మించారని. భగత్ సింగ్ జలియన్ వాలబాగ్ సంఘటన చూసిచలించిపోయి బ్రిటిష్‌వాడిని దేశం నుండి తరిమికొట్టాలని కంకణం కట్టుకున్నారని, బ్రిటిష్ ప్రభుత్వం తెచ్చిన క్రూర నల్ల చట్టాలు వ్యతిరేకంగా ఢిల్లీ అసెంబ్లీలో పొగ బాంబులు వేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్‌లను అత్యంత పాశవికంగా బ్రిటిష్ ప్రభుత్వం 1931 మార్చి 23 న ఉరితీశారన్నారు. కామ్రేడ్ భగత్ సింగ్ సోషలిజం కోసం, సమసమాజ స్థాపన కోసం, శ్రామిక రాజ్యం కోసం పోరాటం చేసారని అన్నారు. నేటికి భగత్ సింగ్ ఆశించిన సమాజం రాలేదని, కేంద్రంలో మోడీ సర్కార్ నూతన జాతీయ విద్యా విధానం 2020పేరుతో విద్యారంగాన్ని కాషాయికారణ, కార్పొరేటికరణ చేస్తుందని ఆరోపించారు. పాఠ్యపుస్తకాలలో భగత్ సింగ్ జీవిత చరిత్ర సిలబస్‌గా చేర్చాలన్నారు. సి.ఎ.ఎ, ఎన్.ఆర్.సి., ఎన్.పిఆర్.లకు వ్యతిరేకంగా జామియా మిలియా ఇస్లామీయా యూనివర్సిటీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమిస్తే వాళ్లపై మతోన్మాదులు దాడి చేశారన్నారు. ఇటువంటి తరుణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా విద్యార్థులు యువకులు ప్రగతిశీల శక్తులు భగత్ సింగ్, రాజగురు,సుఖ దేవ్‌స్ఫూర్తితోఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు మయూరి, పీడీఎస్‌యూ కాకినాడడివిజన్ అధ్యక్షుడు ఎస్.ప్రేమ్ కుమార్, కాకినాడ జ్యోతి సైకిల్ షాప్ రాజేష్, రవి కిరాణా షాప్ మురళీ కృష్ణ, రాజస్థాన్ స్వీట్ షాప్, ఆంధ్ర ఫ్యాన్సీ షాప్ రాజు, పీడీఎస్‌యూ నాయకులు రాజా రెడ్డి సాయి, మూర్తి, నీలకంఠం, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలి

### - జిల్లా కార్యదర్శి సాయం వెంకయ్య



**చింతూరు, మేజర్‌న్యూస్** : రానున్న ఎన్నికల్లో బిజెపి కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య పేర్కొన్నారు. ఈ మేరకు తులసిపాక గ్రామంలో కార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త సైనికులులాగా పనిచేయాలని, బిజెపి కూటమి అభ్యర్థులు గెలుపుకై కృషి చేయాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని తమకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బుల్లి కొండలు దొర, మండల అధ్యక్షుడు డివిఎస్ రమణారెడ్డి (చిట్టిబాబు), మండల కో కన్వీనర్ కట్టం ముత్తయ్య, బిజెపి నాయకులు మడుగు కన్నారావు, ఇరకం శ్రీరాములు, కట్టం బుజ్జి, ఇరకం వెంకటేష్, ముత్తయ్య, కట్టం భాస్కర్, కట్టం నవీన్, మడివి రవి, కట్టం దారయ్య, రాము, సురేష్, కట్టం రాధ, ఇరకం బుచ్చమ్మ, రాములమ్మ, కట్టం సీతమ్మ, బుచ్చమ్మ లు పాల్గొన్నారు.

## శిశు మరణాలపై జిల్లా కమిటీ సమీక్షా సమావేశం



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** జిల్లాలో శిశు మరణాలపై, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. జె.నరసింహ నాయక్ అదేశానుసారం జిల్లా కమిటీ సమీక్ష సమావేశము శనివారం మీటింగ్ హాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, కాకినాడ నందు నిర్వహించబడినది. జిల్లా శిశు మరణాల నోడల్ ఆఫీసర్ మరియు జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా. కె.రత్న కుమార్ అధ్యక్షతన జనవరి మరియు ఫిబ్రవరి నెలలకు 63 కేసులకి సంబంధించి ప్రతి ఒక్క కేసు క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది. ఐ.సి.డి.ఎస్. పి.డి. ప్రవీణ హాజరై శిశు మరణాల నివారణలో మెడికల్ డిపార్టుమెంటు బాధ్యతలు ప్రశంసనీయమని, ఇకముందు కూడా మరణాల సంఖ్య తగ్గించడం కొరకు మరింత బాధ్యత వహించి ప్రతి ఆరోగ్య కేంద్రంలో శిశు మరణాలు జరగకుండా అవగాహనా సదస్సులు చెయ్యాలని ఆరోగ్య సిబ్బందిని కోరారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు అయిన గణాంకాధికారి బి.వి.విజయలక్ష్మి, డిప్యూటీ గణాంకాధికారి జి.గిరి గణేష్, జిల్లా పిహెచ్‌సి, యుపి.హెచ్.సి వైద్యులు మరియు ఫీల్డ్ స్టాఫ్ పాల్గొనుట జరిగినది అని ఒక ప్రకటనలో డి.ఎమ్.హెచ్.ఓ డా. జె.నరసింహనాయక్ తెలియజేశారు.

## 48 గంటల లోపు అనుమతి తప్పనిసరి

### - రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు

### - రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారానికి సంబంధించిన సభలు, సమావేశాలు, ర్యాలీలకు 48 గంటల లోపుగా అనుమతులు తీసుకోవాలని కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు స్పష్టం చేశారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో శనివారంన సాయంత్రం డిఎస్పీ హనుమంతరావుతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో అవలంభించాల్సిన విధి, విధానాలపై ఆర్వో సూచనలు ఇచ్చి నిబంధనలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే మార్గంలో ఒకే రోజు రెండు పార్టీలకు సంబంధించిన సభలు, సమావేశాలు, ర్యాలీలు, ప్రచారాలకు, దరఖాస్తు చేసుకోరాదని స్పష్టం చేశారు. అనుమతులకు దరఖాస్తు చేసుకునేముందుకు రూటు ఖచ్చితంగా తెలియజేయాలని స్పష్టం చేశారు. ర్యాలీల సందర్భంగా కర్రలు వినియోగంపై ఆంక్షలను వివరిస్తూ జెండాలు లేకుండా కర్రలను వినియోగించరాదని స్పష్టం చేశారు. సైలెన్సర్లు లేకుండా, నెంబర్‌బోర్డులు లేకుండా వాహనాలను వినియోగించరాదని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్, జిల్లా ఎన్నికల అధికారి ఇచ్చిన ఎన్నికల నిబంధనలను విధిగా పాటించాలన్నారు . ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో ప్రతీ ఒక్క రాజకీయపార్టీ సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో సుంకర విద్యాసాగర్, ముమ్మిడి పవన్, రావూరి వెంకటేశ్వరరావు(వైఎస్ఆర్‌సీపీ), గదుల సాయిబాబా (టీడీపీ), పలివెల వీరబాబు (సీపీఎం), అప్పారావు (బిఎస్పీ), నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, స్మార్ట్‌సిటీ ఎస్ఈ పి.వెంకటరావు, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఎలక్షన్ డీటీ సీతాపతిరావు, డిసీపీ హరిదాసు, పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
ఆదివారం
24 మార్చి 2024


## ఓటు హక్కును నిష్పక్షపాతంగా వినియోగించాలి



**ఆత్రేయపురం,మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కును నిష్పక్షపాతంగా బాధ్యతా యుతంగా వినియోగించాలని ఆత్రేయపురం తహసీల్దార్, ఎం.వెంకటరామయ్య అన్నారు. ఎన్నికల క్యాంపెయిన్–2024లో భాగముగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వాడపల్లి గ్రామం నందు ఓటర్లకు నిష్పక్షపాతముగా బాధ్యతయుతమైన మీ ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఫ్లకార్డులతో ఆర్టీసీ ప్రయాణికులు, భక్తులు భాధ్యతగా ఓటు హక్కును వినియోగించు కుకుంటామని నినాదాలు చేయించి అవగాహన కల్పించారు.

### మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల

# విగ్రహాలకు ముసుగు తొలగించాలి

**- బీసీ సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** ద్రాక్షారామలో మసీద్ సెంటర్లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు ముసుగు వేయడం వారిని అవమానించడమేనని నియోజకవర్గం మైనార్టీ బీసీ సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు ప్రకారం కేవలం రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయడం అనేది ఎన్నికలు నియమావళికి సంబంధించినది. కానీ జాతీయ నాయకుల విగ్రహాలకు ముసుగు వేయడం అనేది ఆ మహనీయులను అవమానించడమేనని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా ఎన్నికలు కమీషన్ సంబంధించిన జిల్లా కలెక్టర్, ఆర్డీఓ తదితర అధికారులు స్పందించి తక్షణం మహాత్మా జ్యోతిరావు దంపతులు విగ్రహాలకు ముసుగులు తొలగించాలని డిమాండ్ చేశారు.

# సహృద వాతావరణంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో కమిటీ కీలక బాధ్యతలు

- సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు సహకారం అవసరం
- అధికారులకి విలువైన సూచనలు సలహాలు కోసం రాజకీయ పార్టీల సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు
- ప్రకృతి విపత్తులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో కమిటీ నిర్ణయం మేరకు చర్యలు ఉంటాయి
- జాతీయ, రాష్ట్ర స్థాయి గుర్తింపు పార్టీలతో కమిటీ ఏర్పాటు
- ఫిర్యాదుల నమోదు కోసం జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్ 1800- 425 - 2540 ఏర్పాటు
- జిల్లా ఎన్నికల అధికారి డా కే.మాధవీలత



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** అన్ని రాజకీయ పార్టీలు మరియు పోటీ చేసే అభ్యర్థులు మోడల్ కోడ్‌కు కట్టుబడి ఉండేలా చూడటం, అలాగే జిల్లాలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణను సులభతరం చేయడం కమిటీ యొక్క ప్రాథమిక బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీ లత పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో జాతీయ / రాష్ట్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో మోడల్ ప్రవర్తనా నియమావళి ఫిర్యాదులపై జిల్లా స్థాయి ప్రామాణిక కమిటీ తొలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కమిటీ చైర్మన్, జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత మాట్లాడుతూ, సహృద వాతావరణం లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించు కోవడం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన అంశాలపై ఆశావహ దృక్పథం తో చర్చించి వాటికి పరిష్కారం కోసం కమిటీ సభ్యులు సూచనలని చెయ్యాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో కమిటీ సభ్యులుగా ఏడు జాతీయ) రాష్ట్ర రాజకీయ పార్టీలకు చెందిన వారిని నియమించడం జరిగిందన్నారు.

**-కమిటీలో రాజకియ పార్టీల ప్రతినిధులు :**
బీఎస్పి -పట్నాల విజయ్ కుమార్ , బిజెపి - బొమ్ముల దత్తు , ఆమ్ ఆద్మీ పార్టీ మన్నవ రఘురాం , కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎం) -పి. అరుణ్ కిరణ్ , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ - అరిగెల అరుణ , టిడిపి - కెఎస్ జవహర్ ,వైఎస్ఆర్ సీపీ జక్కంపూడి రాజా లని కమిటీలో నియమించడం జరిగిందన్నారు.

కమిటి చైర్మన్‌గా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాధవీలత, మెంబర్-కన్వీనర్‌గా రుడా విసి బి.బాలస్వామి వ్యవహరిస్తారని మాధవీలత తెలియ చేశారు. ఎన్నికలు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా సజావుగా సాగేందుకు, వివిధ దశల్లో రాజకీయ పార్టీలు, పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి గుర్తించిన వాటిపై కమిటి లో చర్చించి అభిప్రాయాలు పరిగణన లోకి తీసుకుని ఆ మేరకు కమిటి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఒక్క రాజకీయ పార్టీకానీ అభ్యర్థులు గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఎమ్‌సిసి ఉల్లంఘన చెయ్యకుండా కమిటి సమావేశంలో ఎమ్ సి సి ఉల్లంఘన కి చెందిన అంశాలను చర్చించి అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుని తదుపరి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని మాధవీలత అన్నారు. స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో అటువంటి వాటిపై చర్చించి సూచనలు అభిప్రాయాలు మేరకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి లో భాగంగా ఎటువంటి ప్రచారము నిర్వహించిన "ఎన్ కోర్" యాప్ ద్వారా అనుమతులకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ర్యాలీల నిర్వహణా సమయంలో కనీస దూరం పాటించడం, గోడలపై ఎటువంటి రాతలు రాయకూడదు అని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రకృతి విపత్తులు, తదితర అత్యవసర పరిస్థితుల్లో కమిటి సమావేశం నిర్వహించి, కమిటీ సభ్యుల అభిప్రాయాలు మేరకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మాధవీలత అన్నారు.

ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఫిర్యాదుల నమోదు కోసం జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్ 1800- 425 - 2540 కలెక్టరేట్ లో ఏర్పాటు చెయ్యడం జరిగిందనీ , 24- 7 మూడు షిఫ్ట్ లలో ప్రజలకి, రాజకీయా పార్టీలకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. అదే విధంగా ఎన్నికల కమీషన్ టోల్ ఫ్రీ నెంబర్ 1950 కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా ద్వారా వొచ్చే ఫిర్యాదుల విషయంలో 100 నిమిషాల్లో స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతోందని వివరించారు. రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ 4 వ విడత లో నిర్వహిస్తున్న మేరకు ఎమ్ సి సి నియమావళిని అనుసరించి ప్రవర్తించాల్సిన నియమ నిబంధనలు పై మరింతగా దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న దృష్ట్యా 24 అంశాలను సంబంధించిన అనుమతులు తప్పనిసరి అని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని, వాటి వివరాలు అందచేశా మన్నారు.

ఉల్లంఘనలకు సంబంధించి తెలిసి తెలియక చేసినా వాటిపై వివరణ కోరడం జరుగుతుందని, వాటిపై కమిటి సభ్యులు సమక్షంలో చర్చించి అభిప్రాయాలు మేరకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవ్వరూ ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడ వద్దని విజ్ఞప్తి చేశారు. ఎటువంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసేందుకు సిద్ధంగా అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.జిల్లా స్థాయి ఎమ్ సీ సి స్టాండింగ్ కమిటీ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు , సభ్యులు - కన్వీనియర్ బి.బాల స్వామి, సభ్యులు పి. ప్రదీప్ కుమార్ రాజకీయ పార్టీల ప్రతినిధులు - బి.ఎస్.పి. - పి.విజయ్ కుమార్ , టిడిపి - సి హెచ్. మణి కృష్ణ, బి జె పి - బి. రామచంద్ర రావు , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఏ. అరుణ కుమారి,గెడ్డంసాయిబాబా,అప్-వై.శ్రీనివాసరావు,వైఎస్అర్‌సిపి - కే.రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## భక్తజన సంద్రంగా వాడపల్లి దివ్యక్షేత్రం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి దివ్య క్షేత్రం శనివారం భక్తజన సంద్రంగా మారింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడి తో రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.45 లక్షలు సమకూరింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కె.కుమార్, ఎస్సై శ్రీనివాస్, కమిటీ సభ్యులు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## శృంగార వల్లభ స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లాలో తొలి తిరుపతిగా ప్రసిద్ధి చెందిన శ్రీ శృంగార వల్లభస్వామి దేవస్థానమునకు భక్తులు శ్రీస్వామి వారిని శనివారం సందర్భంగా సుమారు పద్దెనిమిది వేలు మంది భక్తులు శ్రీ స్వామి వారిని దర్శించుకొనుట జరిగినది. స్వామివారిని పుష్పాలతో అలంకరణ వైభవంగా చేయడమైనది. ప్రతేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ 2,86,700 అన్నదాన విరాళములు ద్వారా రూ 60,237మరియు కేశ ఖండన ద్వారా 5720 తులాభారం ద్వారా 300 వెరసి 3,52,957 ఆదాయం సమకూరినది. ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు దేవస్థానం తరుపున భక్తులకు ఉదయం పులిహోర, ప్రసాదం ఉచితం గా పంపిణీ చేయడమైనది. సుమారు ఐదు వేలు మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించడ మైనది.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు పెద్దింటి పురుషోత్తమా చార్యులు మరియు గ్రామస్తులు సహకారంతో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడమైనది. ఆలయ సిబ్బంది కృష్ణ, రమేష్, సత్యనారాయణ, స్వచ్ఛంద సేవకులు అంజని కుమార్ పాల్గొన్నారు.

## అధినేత ఆదేశాలు, సూచనలు పాటిస్తాం

**- టీడీపీ ఎంపీ అభ్యర్థి హరీష్ బాలయోగి**



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించేందుకు ప్రత్యేక ప్రణాళికతో సంసిద్ధం అవుతామని అమలాపురం ఎంపీ అభ్యర్థి హరీష్ బాలయోగి తెలిపారు. దీనికి సంబంధించి పార్టీ తెలుగుదేశం అధినేత చంద్రబాబు చేసిన సూచనలు, ఆదేశాలను తూ.చా. తప్పకుండా అమలుచేస్తామనివెల్లడించారు. విజయవాడ లో శనివారం జరిగిన పార్టీ ఎన్నికల శిక్షణ శిబిరానికి టీడీపీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులు దాట్ల బుచ్చిబాబు ముమ్మిడివరం, వేగుల జోగేశ్వరరావు మండపేట, అయితాబత్తుల ఆనందరావు అమలాపురం, బండారు సత్యానందరావు కొత్తపేట లతో కలిసి హాజరయ్యారు. ఈ మేరకు ఆయన కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అమలాపురం ఎంపీతో పాటు పార్లమెంటుపరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.క్షేత్రస్థాయిలో మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకువెళ్లడంతోపాటు వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొడతామని హరీష్ బాలయోగి స్పష్టం చేశారు. టీడీపీ-జనసేన-బీజేపీ నాయకుల సమన్వయంతో ముందడుగు వేస్తామని తెలిపారు. అమలాపురం పార్లమెంటులో తిరిగి టీడీపీ జెండా ఎగుర వేస్తామని ప్రకటించారు. సమావేశం అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ప్రత్యేకంగా కలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఇరువురు మధ్య ఆత్మీయత విరబూసింది. ఒకరిపై ఒకరు ఛలోక్తులు విసురుతూ నవ్వులు పూయించారని టీడీపీఎంపీ అభ్యర్థి గంటి హరీష్ తెలిపారు.

## భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్‌కు ఘన నివాళి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత్ విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కాకినాడ ఎన్ఎఫ్‌సిఎల్, జి.మామిడాడ, పెద్దపూడి తదితర ప్రాంతాలలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఆర్‌సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడుతూ దేశ ప్రజల స్వేచ్ఛ స్వతంత్రాల కోసం చిరునవ్వుతో ఉరికంబానికి ఎక్కిన యోధుడని కొనియాడారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజలు, కార్మికులు, రైతులు, పిడిత తాడిత ప్రజలు సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలని, ప్రజాహక్కుల రక్షణకై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్‌టియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మంగ, ఉపాధ్యక్షులు బి.ఏసు, డివిజన్ కార్యదర్శి ప్రసాద్, ఎన్ఎఫ్‌సిఎల్ యూనియన్ అధ్యక్షులు కాల రమణ, గోపి, అరవింద్, యూనియన్ కమిటీ సభ్యులు, రిక్షా యూనియన్ నాయకులు సూరిబాబు, గంగరాజు. పారిశుద్ధ్య కార్మికులు ముత్యాలరావు, లక్ష్మక్క, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## యువ సాహితీవేత్తకు సత్కారం...



**పిఠాపురం, మేజర్‌న్యూస్ :** పిఠాపురం పట్టణానికి చెందిన యువ సాహితీవేత్త, రచయిత డాక్టర్ కిలారి గౌరీ నాయుడికి విశాఖపట్నంలో ఆత్మీయ సత్కారం జరిగింది. హిందీ సాహిత్య భారతి, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ కవితా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కవి సమ్మేళనం లో కవితా గానం చేసి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం ముగింపు సభలో హిందీ సాహిత్య భారతి ప్రతినిధి రాజశేఖర్, సృష్టి లిటరరీ క్లబ్ అధ్యక్షులు పీ.కే జయలక్ష్మి, డాక్టర్ దీప్తి, వెంకటరత్నం,నారాయణరావు రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ కార్యవర్గ సభ్యులు సత్కరించారు. సాహిత్య, సంగీత, సాంస్కృతిక, కళా రంగాలలో గౌరి నాయుడు చేస్తున్న కృషిని ప్రోత్సహిస్తూ తోటి కవులు, రచయితలు, కళాకారులు గౌరీ నాయుడుకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరీ నాయుడు మాట్లాడుతూ కవులకు, రచయితలకు దర్శనం, ప్రకటనం, సృజనాత్మకతతో పాటు ఆలోచన, విశ్వాసం ఉండాలని పేర్కొన్నారు.

## వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

**అంబాజీపేట,మేజర్‌న్యూస్:**ఇసుకపూడి శివారు జక్కంశెట్టివారి పాలెంలో నూతనముగా నిర్మించిన ఆలయంలో ఈ నెల 27వ తేదీన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈపూజా కార్యక్రమాలు. ఎస్.ఎస్.వి.వి.ఎల్. ఎన్.శర్మ (బుజ్జి) పర్యవేక్షణలో శనివారం మండపారాధన, హోమాలు, క్షేత్రాపాలక బలి పూజలను చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మావోయిస్టు పార్టీ సిద్ధాంతలకు విసిగిపోయి ఏరియా కమిటీ సభ్యుడు లొంగుబాటు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** మావోయిస్టు పార్టీ సిద్ధాంతలకు విసిగిపోయి గుత్తికొాయా తెగకు చెందిన డిప్యూటీ కమాండర్ అయిన మడివి ఊరలు అలియాస్ ఊర అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా ఎదుట శుక్రవారం లొంగిపోయాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక పోలీస్ స్టేషన్‌లో ఎటపాక సీఐ డి.రామారావు, ఎటపాక ఎస్సై కె.పార్థసారధి ఆధ్వర్యంలో శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి. మహేశ్వర రెడ్డి, ఏఎస్పీ రాహుల్ మీనన్ పాల్గొని మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుప్మా జిల్లా, కిష్టవరం పోలీస్ స్టేషన్ పరిధి పొటక్‌పల్లి పంచాయతీ సాకిలేరు గ్రామానికి చెందిన మడివి ఊర (36) అనే డిప్యూటీ కమాండర్ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు విసిగిపోయి లొంగిపోవడం జరిగింది అని, ఇతను 2006 సంవత్సరంలో కుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంజరం గ్రామంలో కుంట ఏరియా కమిటీకి చెందిన చందు డివిసీఎం, దేవ డివిసీఎం ల ఆధ్వర్యంలో ఉంటా ఏసి సభ్యులు 20 మంది పాల్గొని ఐఈడి పేలుడు ఘటనలో ఇతను పాల్గొన్నాడని, 2007 సంవత్సరంలో ఇంజరం దగ్గరలో గల చికాకోరుగూడెం గ్రామానికి చెందిన ముగ్గురు సాల్వా జూడం సానుభూతిపరులను హత్య చేసిన ఘటనలో ఇతను పాల్గొన్నాడని, ఇలా ఎన్నో ఘటనలో ఈతను పాల్గొన్నాడని వారు తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వపరంగా రావలసిన అన్ని రాయితీలను సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని, మావోయిస్టు పార్టీ నుండి బయటకు వచ్చి, జనజీవన స్రవంతిలో కలవాలి అనుకొనేవారు స్వచ్ఛందంగా కానీ, బంధుమిత్రుల ద్వారా గాని పోలీస్ స్టేషన్లో గాని, జిల్లా పోలీసుల ఉన్నత అధికారులను సంప్రదించగలరని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి రాహుల్ మినన్, ఎటపాక సిఐ డి.రామారావు, ఎటపాక ఎస్సై కె.పార్థసారధి, సిఆర్పిఎఫ్ 141 బేటాలియన్ పాల్గొన్నారు.

# మీడియా భద్రతకు ప్రత్యేక చట్టాలను అమలుచేయాలి

**- ఐజేయు జనరల్ సెక్రెటరీ దూసనపూడి సోమ సుందరం**



**కొవ్వూరు,మేజర్‌న్యూస్:**మహారాష్ట్ర,చత్తీస్‌గడ్‌రాష్ట్రాలలో పాత్రికేయులకు, మీడియా సంస్థలకు భద్రత కల్పించడానికి తీసుకువచ్చిన ప్రత్యేక చట్టాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఐజేయు జనరల్ సెక్రెటరీ దూసనపూడి సోమ సుందరం అన్నారు. శనివారం స్థానిక కొవ్వూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్. స్వామి నాయుడు ఆధ్వర్యంలో జర్నలిస్టుల జాతీయ కోర్కెల దినోత్సవం నిర్వహించారు. భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని జర్నలిస్టుల ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీ వాస్తవ కు వినతిపత్రం అందజేశారు. ఐజేయు జనరల్ సెక్రెటరీ డి. సోమ సుందరం మాట్లాడుతూ మీడియా స్థితిగతులను లోతుగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి తగు సిఫార్సులను చేసేందుకు మీడియా కమిషన్ ఏర్పాటుచేయాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుని పటిష్టం చేయడానికి పత్రికా స్వేచ్ఛ అత్యంత కీలకమైందని అన్నారు. అయితే ఇటీవల కాలంలో పత్రికా స్వేచ్ఛపై దాడులు పెరిగిపోయాయని వాపోయారు. ఆదాడులను అరికడుతూ జర్నలిస్టులు, మీడియా సంస్థలు భద్రతకు జాతీయస్థాయిలో ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. దేశంలో వర్కింగ్ జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల వేతనాలను సవరించేందుకు వెజ్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గత 15 ఏళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల వేతనాలు పెరిగాయి గాని వార్త పత్రికలలో పని చేసే ఉద్యోగులను గాలికి వదిలేసారు అన్నారు. సరైన వేతన వ్యవస్థ లేకపోవడం మజీదియా వెజ్ బోర్డు సిఫార్సులను అమలు చేయకపోవడం, గ్రామీణ ప్రాంత విలేకరులకు సరైన నియామక పత్రాలు లేకపోవడంతో పాత్రికేయుల జీవితాలు దుర్భరంగా మారాయి అన్నారు. జర్నలిస్టుల కోసం వెజ్ బోర్డు ను నియమించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు వృత్తి భద్రత, వేతన భద్రత కల్పించాలన్నారు. ప్రెస్ క్లబ్ నాయకులు గంధం పూజ నరసింహ బాపూజీ, గేదెల సత్యనారాయణ, వీరంశెట్టి రాజా వరప్రసాద్ లు పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన కోర్కల సాధనకు తన వంతు కృషిగా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సూర్య ప్రకాష్ రావు, తోట అవినాష్, గరగ వరప్రసాద్, శ్రీరంగం సత్య ప్రసాద్, నందూరి వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్, ఆర్.హరినారాయణ, కె. బాను, ఏఎస్‌వి. త్రినాథ్, ఆకుల శ్రీనివాసరావు, తాళ్లపూడి ప్రెస్ క్లబ్ సభ్యులు అప్పన రాజా, ఎం.సత్యనారాయణ,ఏ.చంద్రధరగుప్తా,జి. కోటేశ్వర రావు, చాగల్లు ప్రెస్ క్లబ్ సభ్యులు కరుటూరి వివిఎస్ నారాయణ, జుట్టా కృష్ణమూర్తి , డి.వెంకట్రావు, వెంద్ర శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం ఎం సుందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## డోమెస్టిక్ సిలిండర్ల అక్రమ వినియోగంపై కొరడా ఝుళిపించిన విజిలెన్స్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** డోమెస్టిక్(గృహ) సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.ఎస్.ఎస్.వి సుబ్బారెడ్డి అన్నారు. శనివారం రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.ఎస్.ఎస్.వి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు తూర్పు గోదావరి జిల్లాలోని దేవరపల్లి మండలములోని గౌరీపట్నం గ్రామ పంచాయతిలోని కొండగూడెం గ్రామములో తనిఖీ లు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని దేవరపల్లి మండలములోని గౌరీపట్నం గ్రామ పంచాయతిలోని కొండగూడెం గ్రామములో " సమోసా కేఫ్ ఫ్యామిలీ రెస్టారెంట్" నందు డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును వాణిజ్య ప్రయోజనం కొరకు ఉపయోగించుచున్నారన్న సమాచారం మేరకు తనిఖీ చేయగా సదరు రెస్టారెంట్ నందు 05 డోమెస్టిక్ (గృహ) సిలిండర్లు గుర్తించటమైనదన్నారు. సదరు డోమెస్టిక్(గృహ) సిలిండర్లును వాణిజ్య ప్రయోజనం కొరకు ఉపయోగించుట కారణముగా సి.ఎస్.డి.టి, దేవరపల్లి వారు సదరు 05 డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును స్వాధినపర్చుకొని సమోసా కేఫ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఓనర్ శ్రీ ఎమ్. శ్యామ్వారి పై సరఫరా & పంపిణీ నియంత్రణ ఆర్డర్ 2000 క్రింద కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ పరిధిలో డోమెస్టిక్(గృహ) సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించియున్నారు. ఈ తనిఖిలలో విజిలెన్స్ అధికారి నాగ వెంకట రాజు, దేవరపల్లి సి.ఎస్.డి.టి దివాకర్ మరియు వలీ, కిషోర్ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఫిజికల్ సైన్సు పరీక్ష

**కాకినాడ, మేజర్ న్యూస్ :** పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో శనివారం ఫిజికల్ సైన్సు పేపర్ పరీక్ష జరిగినది. జిల్లా పరిశీలకులు 05 పరీక్షా కేంద్రాలను, జిల్లా విద్యాశాఖాధికారి 03 పరీక్షా కేంద్రాలను మరియు తనిఖీ అధికార్లు 51 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరిగినది. మొత్తం 30203 విద్యార్థులకు గాను ఫిజికల్ సైన్సు పేపర్ పరీక్షకు 29085 మంది విద్యార్థులు హాజరయినారు. 1118 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయినారు. ఫిజికల్ సైన్సు పేపర్ పరీక్ష అన్ని పరీక్షా కేంద్రాలలోను ప్రశాంతంగా జరిగినదని మరియు రేపు, ఎల్లుండు అనగా ది.24.03.2024, ది.25.03.2024 ఆదివారం, సోమవారం నాడు పరీక్షలకు సెలవు, ది.26.03.2024 మంగళవారం జీవశాస్త్రం పరీక్ష జరుగునని,ఈ పరీక్ష సమయం గం.9:30ల నుండి గం.11:30ల వరకు జరుగునని, ఇది విద్యార్థుల తల్లిదండ్రులు గమనించగలరని జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ తెలియచేసినారు.

# ఉమ్మడి అభ్యర్థిగా గిడ్డి సత్యనారాయణ



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన, నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలతో కలిసి మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో భేటీ అయిన అనంతరం నియోజకవర్గ అభ్యర్థిగా నియామక పత్రాలను అందుకున్నారు. నియోజకవర్గానికి గతంలో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా మహాసేన రాజేష్ ను ప్రకటించినప్పటికీ ఆయనపై వచ్చిన వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకుని పార్టీ అధిష్టానం అతనిని ఎన్నికల బరి నుండి తప్పించింది. ఈ నేపథ్యంలో నియోజకవర్గానికి జనసేన పార్టీ ఇన్చార్జిగా ఉన్న గిడ్డి సత్యనారాయణ అభ్యర్థిగా అవకాశం పొందారు.

# మందేశ్వరా ఆలయానికి పోటెత్తిన భక్తులు..



**కొత్తపేట,మేజర్న్యూస్ :** శని త్రయోదశి సంధర్భంగా మండలంలోని మందపల్లిగ్రామంలోవేంచేసినశ్రీ మందేశ్వరా (శనేశ్వరా)ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. స్వామి వారిని దర్శించుకునేందుకు పలు జిల్లాల నుండి భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం అంతా కిటకిటలాడింది.తెల్లవారుజాము నుండే భక్తులు తమ శని దోష నివారణకు ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారికి తైలాభిషేకాలు చేశారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి కె.విజయలక్ష్మి ప్రత్యేక ఏర్పాట్లు చేసారు.అనంతరం ఆమె మాట్లాడుతూ తైలాభిషేకాల ద్వారా రూ.12.79 లక్షలు,అన్న ప్రసాద విరాళం సుమారుగా రూ.33 వేలు ఆదాయం వచ్చినట్లు ఆమె తెలిపారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

## -సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** రక్తదానం చేస్తే మరొకరికి ప్రాణదానం ప్రాణదానం చేసినట్టేనని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్ అన్నారు. భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖదేవుల వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం స్థానిక భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ కాకినాడ వారి ఆధ్వర్యం లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ రోజురోజుకు రక్తానికి ఉన్న ప్రాముఖ్యత పెరుగుతుందని రోడ్డు ప్రమాదాలు, అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి రక్తం అవసరం అవుతుందని దానికి అనుగుణంగా స్వచ్ఛంద సంస్థలు వివిధ రాజకీయ పార్టీలు రక్తదానం యొక్క ఆవశ్యకతను గుర్తించి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలని



దాని ద్వారా మరింత మంది ప్రాణాలు కాపాడే వారిగా వుండాలి అని అన్నారు. రక్తదానం పై అనేక అపోహలు ఉన్నాయని 48 సార్లు నేనే రక్తదానం చేశానని అన్నారు. మామిడి కృష్ణ 32 సార్లు రక్తదానం చేస్తూ మీ ముందు మరొకసారి రక్తదానం చేయడం జరిగిందని అన్నారు. రక్తదానం చేయడంపై అపోహలను నమ్మవద్దని అన్నారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ కామరాజు మాట్లాడుతూ సామర్లకోట భగత్ సింగ్ విజ్ఞాన కేంద్ర ఆధ్వర్యంలో గత సంవత్సరం 56 మంది రక్తదానం చేయడం జరిగిందని రెండవ సంవత్సరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాలను కాపాడడానికి ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు రక్తదానంపై అవగాహన పెంచుకొని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో 48 మంది రక్తదానం చేశారు. ఈ రక్తదానం చేసిన వారిలో చెక్కల రాజకుమార్ 48 సార్లు, మామిడి కృష్ణ 32 రక్తదానం చేసిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం అధ్యక్ష,కార్యదర్శులు బాలం హరిబాబు,సిహెచ్ మహేష్, నాయకులు బాలం శ్రీనివాస్, కరణం ప్రసాద్ రావు, కరణం గోవిందరాజు, బాలం సత్తిబాబు, మహిళా సంఘం నాయకులు కే వరలక్ష్మి, అంగన్వాడి యూనియన్ నాయకులు నాగమణి, ఎస్తేరు రాణి అధిక సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు.

# నాలుగు నాటు తుపాకులు పోలీసుల స్వాధీనం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో పోలీసులు నాలుగు నాటు తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఎస్పీ తుహీన్ సిన్హా ఆదేశాలు మేరకు, రంపచోడవరం ఏ.ఎస్పీ జగదీశ్ అడహల్లి పర్యవేక్షణలో రాబోవు సార్వత్రిక ఎన్నికలు - 2024 లో భాగంగా మారేడుమిల్లి మండలం పరిధిలోని అటవీ ప్రాంతంలో జంతువులను వేటాడడానికి ఇతరాత్ర పనులకు ఉపయోగించే నాటు తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొరచింతలపాలెం నరసాపురం గ్రామంలో నాలుగు (4) సింగిల్ బ్యారల్ తుపాకులను మారేడుమిల్లి సిఐ ఆర్.భీమరాజు నేతృత్వంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిఐ భీమరాజు మాట్లాడుతూ ఎవరైనా సరే నాటు తుపాకులు కలిగి ఉన్నవారు స్వచ్ఛందంగా వారి తుపాకులను పోలీస్ స్టేషన్లో అప్పగించాలని, లేనిపక్షంలో తనిఖీలు నిర్వహించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మారేడుమిల్లి సిఐ భీమరాజు హెచ్చరించారు.

# అర్బన్ హెల్త్ సెంటర్ను తనిఖీ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట గాంధీ నగరం మున్సిపల్ అర్బన్ హెల్త్ సెంటర్ ను శనివారం మధ్యాహ్నం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె నరసింహ నాయక్ ఆకస్మికంగా తనిఖీలు చేసి పరిశీలించారు. తొలుత కేంద్రంలో నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా గాంధీ నగరం, గణపతి నగరం 2 అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో నిర్వహిస్తున్న పీఎం వివై రిజిస్ట్రేషన్లు, గర్భిణీల రిజిస్ట్రేషన్లు, వారికి అందవలసిన సేవలు, పారిశుధ్యం తదితర అంశాలపై డిఎంహెచ్వో డాక్టర్ నరసింహ నాయక్ రెండు కేంద్రాలకు చెందిన మెడికల్ ఆఫీసర్లు డాక్టర్లు సిహెచ్ భవ్య శ్రీ కె ప్రభలతో సమీక్షించి పలు ఆదేశాలు ఇచ్చారు. సేవలో జాప్యం లేకుండా సక్రమంగా అందేలా చూడాలని ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్లను డిఎంహెచ్ఓ ఆదేశించారు. ఆయన సిబ్బందితో సమీక్షించి అక్కడ ఉన్న రోగులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో డిపిఎమ్ఓ డాక్టర్ బి సురేఖ, మెడికల్ ఆఫీసర్లు కే ప్రభ సిహెచ్ భవ్య శ్రీ, డివైఎస్ఓ గిరి గణేష్, ఫ్రెండ్ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల పంచాయతీ.. కలహాల కాపురం..

## -చిత్ర విచిత్రమైన పొత్తులు




**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** కులాల కుంపట్లు, చిత్ర విచిత్రమైన పొత్తులు, మునుపెన్నడూ లేని కొత్త కొత్త పొత్తులకు తెరలేపారు. ఎవరు గెలుస్తారు, ఎవరు నిలుస్తారు ప్రశ్న తలెత్తుతుంది. పొత్తుల్లో భాగంగా సి.పి.ఎం, కాంగ్రెస్, సి.పి.ఐ, ఉమ్మడి అభ్యర్థిని ప్రకటించి ఆల్రెడీ గ్రూప్ సమావేశాలు నిర్వహించి, చాప క్రింద నీరులా నియోజకవర్గాన్ని చుట్టేస్తున్నారు. జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతాపార్టీ, ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటన వచ్చినప్పటికీ కన్ఫ్యూజ్ వీడలేదు. రోజుకో మలుపు తిరుగుతుంది. చివరికి ఏం జరుగుతోంది వేసి చూడాలి. ఇక అధికార పార్టీ, వై.ఎస్.ఆర్,కాంగ్రెస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తోంది. గెలుపు దిశగా అందరినీ కలుపుకొని ఒంటరి పోరుకు సిద్ధమైంది.అద్భుతంగా పావులు కదుపుతున్నారు. ఎవరితోనూ మాకు పొత్తులు లేవు,ప్రజలతోనే మాకుపొత్తులంటూ! రెట్టించిన ఉత్సాహంతో ముందుకు వెళ్తుంది.ఏజెన్సీరంపచోడవరం నియోజకవర్గంలో విజయం ఎవరి సొంతం.ఎవరిని వరిస్తుందో వేసి చూడాలి.హ్యాట్రిక్ విజయం కోసం వై.ఎస్.ఆర్,కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు,గట్టి పట్టుదలతో ఎక్కడిక్కక్కడ దృష్టి సారించి, పని చేస్తున్నారు.బలమైన కేడర్ ఆ పార్టీకి ఉన్నారు.ఎమ్మెల్సీఅనంతబాబు చరిష్మా చెప్పాల్సిన అవసరం లేదు. కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఎం,) కూడా పగడ్బందీ గా పావులు కదుపుతుంది. ఉమ్మడి అభ్యర్థికి డైనమిక్ లీడర్ గా మంచి పేరుంది. వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,మాత్రం విజయం తథ్యమని భారీ మెజారిటీ కోసం ప్రయత్నం చేస్తున్నారని సమాచారం,ఏది ఏమైనా కొద్ది రోజుల్లో ఎవరుగెలిచేది, ఎవరు నిలిచేది,తెలుస్తుంది వెయిట్ & సీ..

# మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని కొత్తపేట మండల యువ శెట్టిబలిజ సంఘం సభ్యులు అన్నారు. దానకర్ణుడు, విద్యావేత్త దోమ్మేటి వెంకట రెడ్డి 171వ జయంతి సందర్భంగా శనివారం యువ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో మండల పరిసర ప్రాంతాల్లో విబిన్న ప్రతిభావంతులకు మరియు వృద్దులకు బిర్యానీ ప్యాకెట్లు అందించారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ నేటి యువత మహనీయులైన మహాత్మా జ్యోతిరావు పూలే,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్,దోమ్మేటి వెంకట రెడ్డి లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.ప్రతి ఒక్కరు సేవదృక్పథం కలిగి ఉండాలని కోరారు.యువ శెట్టి బలిజ సంఘం స్థాపించిన తరువాత అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ఈ సహాయ కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్న శెట్టి బలిజ సోదరులకు అందరికీ దన్యవాదములు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బొక్కా ప్రసాద్,శీలం కొండబాబు, ముషిని వెంకట రమణ,కముజు తాతాజీ,కడలి భీమా, దంగేటి సాయి,రాయుడు బాబీ,రాయుడు కార్తిక్,కముజు వర ప్రసాద్,కుడిపూడి గణపతి, దూనబోయిన హరినాథ్,చిట్టురి రమణ, దొంగ సాయి,పాల్గొన్నారు.

# స్వతంత్ర సమర యోధుడు భగత్ సింగ్ వర్ధంతి

## -మమత స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు కోరుకొండ జాన్



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** నరేంద్రపురం శివారు గుత్తులవారిపాలెం ప్రాథమిక పాఠశాల నందు మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోరుకొండ జాన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు సర్దార్ భగత్ సింగ్, సుఖ దెవ్, రాజ్ గురు, వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుకొండ జాన్ భగత్ సింగ్ ఫోటో వద్ద పూలు ఉంచి కోవ్వత్తు వెలిగించి నివాళులు అర్పించి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రోజుల్లో కులంకోసం మతం కోసం ప్రాంతాలు కొట్టుకొని చస్తున్నారు. స్వతంత్ర సమర యోధులు, దేశ ప్రజలందరి క్షేమం స్వేచ్ఛ సమానత్వం కోసం నిరంతర పోరాటం చేసి బ్రిటీష్ వారి చేతుల్లో ఉరి తీయబడి ప్రాణాలు కోల్పోయి వీరమరణం పొందిన భగత్ సింగ్ సుఖ దెవ్ రాజ్ గురు లాంటి అమర వీరులను మనం ఎప్పుడూ స్మరించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొప్పిశెట్టి షణ్మకరావు,వడలి రవిచంద్ర,రామకృష్ణ పాల్గోన్నారు పి గన్నవరం డొక్కా సీతమ్మ అక్విడెట్ పై ఉన్న స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం అయినది.

# ఎన్నికల విధులను నిర్వర్తించండి,

## ఓటు హక్కుని వినియోగించుకోండి

**కాకనాడ, మేజర్ న్యూస్ :** రాబోవు జనరల్ ఎలెక్షన్ నందు బందోబస్తు నిమిత్తము పని చేయుటకు గాను ఆసక్తి కలిగిన మాజీ సైనికులు అందరు ఆయా జిల్లాలో వారికి దగ్గరలోగల పోలీస్ స్టేషన్ నందు వారి యొక్క పూర్తి వివరములను తక్షణమే నమోదు చేసుకొనవలసినదిగా కాకినాడ జిల్లా, తూర్పు గోదావరి జిల్లా మరియు కోనసీమ జిల్లాల మాజీ సైనికులకు కాకినాడ జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు. మరియు ప్రతిష్టాత్మకంగా జరుపబోవు పార్లమెంట్ మరియు అసెంబ్లీ ఎన్నికల యందు క్రమశిక్షణకు మారు పేరు అయిన మాజీ సైనికుల సహాయ సహకరములను, వారి యొక్క గొప్ప సేవలను వినియోగించుటకు జిల్లా కలక్టరు వారు ఆశక్తి చూపియున్నారు, మరియు అట్లు జరుగబోవు సాధారణ ఎన్నిక యందు తమ యొక్క సేవనందించుటకు అనేక మంది మాజీ సైనికులు ముందుకు వస్తున్నారు. కావునా వారందరికీ జిల్లా కలక్టర్ వారి ఆదేశముల మేరకు "పోస్టల్ బ్యాలెట్" ఇవ్వటం జరుగుతుంది. కావున సాధారణ ఎన్నికల విధులలో పాల్గొనుచున్న మాజీ సైనికులందరు 'పోస్టల్ బ్యాలెట్" ద్వారావారియొక్క ఓటును వేసుకునే సౌకర్యమును వినియోగించుకొనవలయునని కాకినాడ జిల్లా సైనిక సంక్షేమ అధికారి కోరడమైనది.

# ఆరోగ్య భద్రత ప్రభుత్వ వైద్యుల లక్ష్యం

## -చేయి చేయి కలుపుదాం.. టిబిని తరిమికొడదాం..

## -రేఖపల్లి పి.హెచ్.సి.వైద్యులు



**వి.ఆర్.పురం,మేజర్న్యూస్:** ఆరోగ్య భద్రత ప్రభుత్వ వైద్యుల లక్ష్యం మని,డాక్టర్ జగదీశ్ నాయక్,అన్నారు.ఆదివారం 24 వ తారీకున ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని వరరామచంద్రాపురం, పి.హెచ్.సి.వైద్యులు,ఏ.ఎన్.ఎం,ఆశాలు, టి.బి.యూనిట్,సిబ్బంది,భారీ ర్యాలీ రేఖపల్లి పి.హెచ్.సి, నుండి రేఖపల్లి,సెంటర్ వరకు నిర్వహించారు. టి.బి,ని అంతం చేయడమే మన లక్ష్యం మంటూ నినాదాలు చేస్తూ ప్రతీ ఒక్కరూ టి.బి,ని అరికట్టేందుకు కృషి చేయాలంటూ నినదించారు.ఈ సందర్భంగా రేఖపల్లి పి.హెచ్.సి.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్ నాయక్ మాట్లాడుతూ క్షయవ్యాధి లక్షణాలు, వ్యాధి వ్యాప్తి చెందడానికి గల కారణాలను వివరించారు.వీధుల్లో రేఖపల్లి సర్కిల్లో నినాదాలతో అవగాహన కల్పించామని తెలిపారు.టి.బి,(క్షయ)అరికట్టడానికి తీవ్రగా ప్రయత్నించాలని కోరారు.రెండు వారాలుగా దగ్గు,జ్వరం,ఆకలి మందగించడం,అలసట,బరువు తగ్గడం, లక్షణాలు ఉంటే ఏ.ఎన్.ఎం,ఆశా కార్యకర్తలను,సంప్రదించాలని సూచించారు. ఏ.ఎన్.ఎం.లు,ఆశాకార్యకర్తలు,మీ,మీ,పరిధిలో గుర్తించి తెమడపరీక్షలకు ప్రోత్సాహించాలని,వారిని ఉద్దేశించి అన్నారు.ఈ ర్యాలీ కార్యక్రమంలో సి.హెచ్.ఓ.భద్రకాళి, హెచ్.వి.పున్నం,వడ్డిగూడెం ఏ.ఎన్.ఎం,చంద్ర,ఆశా కార్యకర్త జ్యోతి తదితరులు, ఎండతీవ్రతను కూడా లెక్కచేయకుండా రేఖపల్లి, పి.హెచ్.సి.సిబ్బంది, అందరూ ర్యాలీలో పాల్గొన్నారు.

# వేసవి కాలంలో ఎటువంటి త్రాగునీరు ఇబ్బందులు లేకుండా చర్యలు




## -51 హ్యాబిటేషన్స్ పరిధిలో రూ.6.12 లక్షలతో పనుల ప్రతిపాదన

## -ఉపాధిహామీ పని దినాలు లక్ష్యం సాధించడం జరుగుతుంది

## -కలెక్టర్ మాధవీలత

**రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ :** శనివారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెయస్ జవహర్ రెడ్డి విజయవాడ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో ఉపాధి హామీ, వేసవి దృష్ట్యా త్రాగునీరు సరఫరా ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ,జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరం కింద 52లక్షల పని దినాలకు గానూ సుమారు 49 లక్షల పని దినాలు లక్ష్యం సాధించినట్లు తెలిపారు. అందులో భాగంగా 5955 కుటుంబాలకి 100 రోజులు పైబడి ఉపాధి కల్పన కల్పించడం జరిగిందని, 81 నుంచి 99 రోజుల పనిదినాలు కల్పించినా కుటుంబాలు 15613 ఉన్నట్లు వాటిలో 8,674 కుటుంబాలకు 90 నుంచి 99 రోజులు ఉపాధి దినాలు కల్పించినట్లు తెలియ చేశారు. జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కోతలు ప్రారంభం అయినట్లు, ఇవి మే రెండో వారం వరకు జరుగుతాయని తెలియ చేశారు. జిల్లాలో ఉపాధిహామీ పథకం కింద నిర్దేశించిన పనిదినాలు లక్ష్యాలను సాధించడానికి అనుగుణంగా రూట్ మ్యాప్ అమలు చేయడం జరుగుతోందని అన్నారు. రానున్న వేసవి కాలం దృష్ట్యా జిల్లాలో ఎటువంటి త్రాగునీటి సరఫరా కి ఇబ్బందులు లేవని కలెక్టర్ మాధవీలత తెలియ చేశారు. జిల్లాలో కోరుకొండ, గోకవరం, సీతానగరం మెరక ప్రాంతాలు కాగా , రాజానగరం , గోపాలపురం, రంగంపేటలో కొన్ని ప్రాంతాలు అప్ ల్యాండ్ కిందకు వస్తాయని వివరించారు. జిల్లాల్లో త్రాగునీటి సరఫరాకి ఎటువంటి ఇబ్బందులకు తావులేకుండా 51హ్యాబిటేషన్స్ పరిధిలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని మాధవీలత పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యూఎస్ఎస్ఈ-డి.బాలశంకర్ రావు,డ్వామా పీడీ ఏ. ముఖలింగంలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే వైకాపా ధ్యేయం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రతి పేదవాని గుండెలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నట్లే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉంటారని అందు కారణం పేదల సంక్షేమ ధ్యేయంగా పరిపాలన కొనసాగించడమే అని ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వరుపుల సుబ్బారావు పేర్కొన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప-గడపకు మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో వరుపుల మండు ఎండను సైతం లెక్కచేయకుండా పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల గుండెచప్పుడు విన్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. పేద పిల్లలు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ఇంగ్లీష్ మీడియం తెచ్చారన్నారు. ఈ సంక్షేమ పథకాలు కొనసాగించాలంటే మరొక్కసారి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అలాగే తనకు మరొకసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా ఇన్చార్జ్ ఆడపా పార్థసారథి, సర్పంచ్ పీతల నూక రాజు, మద్దూరి రామలింగేశ్వరరావు, మద్దూరి సూర్యనారాయణ, ఏఎంసి డైరెక్టర్ అల్లం ఆదినారాయణ, వైస్ ఎంపీపీ సాదే లవ రాజు, కొల్లూరి నరసింహమూర్తి, బి తాతాజీ, అచ్చే సీతారాం, వైకాపా కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.


# ఆర్టీఈ ప్రకారం ఒకటో తరగతిలో అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరణ

**కాకినాడ, మేజర్ న్యూస్ :** విద్యాహక్కు చట్టం-2009, సెక్షన్ 12 (1)సి ప్రకారం 2024-2025 విద్యా సంవత్సరానికి గాను ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న పిల్లలు (అనాథలు, హెచ్ఐవి బాధితులు, విభిన్న ప్రతిభావంతులు, ఎస్సీ, ఎస్టీ) బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాల పిల్లలు ఒకటో తరగతిలో ప్రవేశం పొందడానికి ఈ నెల 25తో దరఖాస్తులు స్వీకరణ గడువు ముగియనుండటంతో అధిక సంఖ్యలో విద్యార్థులకు అవకాశం కల్పించాలనే సదుద్దేశంతో ఈ నెల 31వరకు గడువు పెంచినట్లు సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల నివాసానికి సమీపంలో ఉన్న IB/CBSE/ICSE/State Syllabus అనుసరిస్తున్న అన్ని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో 25% కోటా క్రింద ప్రవేశం పొందవచ్చని తెలిపారు.

శనివారం (23.3.24) నాటికి కాకినాడ జిల్లాలో 3,451 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని 2,834 మంది పాఠశాలలను ఎంపిక చేసుకున్నారని శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి గలవారు cse.ap.gov.in వెబ్సైట్ లేదా మీ దగ్గరలోని సచివాలయం/ఇంటర్నెట్/ మండల విద్యాశాఖాధికారి కార్యాలయం/ మీ సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళల్లో సమగ్ర శిక్షా-పాఠశాల విద్యాశాఖ (టోల్ ఫ్రీ) 1800-4258-599 నంబరును సంప్రదించవచ్చని తెలిపారు.

# సూపర్ సిక్స్ పథకాలపై జోరుగా ఎన్నికల ప్రచారం

## -పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప



సామర్లకోట, మేజర్ న్యూస్ : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపకల్పన చేసిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు పెద్దాపురం ఎమ్మెల్యే తెలుగుదేశం అభ్యర్థి నిమ్మకాయ చినరాజప్ప అన్నారు. సామర్లకోట పట్టణంలో మూడు నాలుగు వాడల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన,బిజెపి కూటమి భాగస్వామ్యంతో తెలుగు దేశం పార్టీ ఎన్నికల ప్రచారం నూతనుత్తేజం నింపుకుంది. పెద్దాపురం ఎమ్మెల్యే, నియోజక వర్గ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప, జనసేన నియోజక వర్గ ఇంచార్జి తుమ్మల రామస్వామి (బాబు)లు కలసి తెదేపా, జెనసేన, బిజేపీ నాయకులతో కలిసి ప్రచారాన్ని చేపట్టారు. తొలుత బ్రౌన్ పేట డా. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం 3,4 వార్డుల్లో వార్డు అధ్యక్షులు దాట్ల శ్రీనివాసరావు, నూతలపాటి అప్పరావుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారన్ని వారు కొనసాగించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే చిన రాజప్ప, జనసేన ఇంచార్జిలు రాత్రి వరకూ ఇంటింటా ప్రచారన్ని కొనసాగించారు. తెదేపా, జెనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్న ఈ ప్రచారం సందడిగా మారింది. ఈ ప్రచారంలో బిజెపి, తెదేపా, జనసేన నాయకులు, స్థానిక వార్డ కార్యకర్తలు పాల్గొన్నారు.